నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
ఉమ్మడి రంగా రెడ్డి జిల్లాలు

మంగళవారం 17 06 2025 | ఎడిటర్ పాలగోని రాజేష్ | పేజీలు 4 | వేల 4


## రైతుల భవిష్యత్తు దిశగా రైతునేస్తం




2

# హయత్ నగర్ ఎంఈఓ శ్రీనివాస్ పై చర్యలకు డిమాండ్..

### -ప్రైవేట్ స్కూల్ పై విచారణ కోరుతున్న విద్యార్థి సంఘాలు.
### -నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్స్
### -ఫిర్యాదు చేసిన పట్టించుకోని జిల్లా విద్యాధికారులు

హయత్ నగర్– ప్రభాత సూర్య : రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండల విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ వెల్లువెత్తుతున్నాయి. హయత్ నగర్ పరిధిలో దాదాపు 160కి పైగా స్కూళ్లు ఉన్నాయి. అన్నిటిలో ఈ విద్యా సంవత్సరం లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. సరైన అనుమతులు లేవు, నిబంధనలు పాటించరు. అంతే కాదు ఒక్క పేద విద్యార్థికి కూడా ఆయా స్కూళ్ళలో విద్య అందడం లేదు. ప్రతి స్కూల్ లో కనీసం ఒక్క పేద పిల్లవాడికైనా ఉచితంగా విద్య అందించాలి. కానీ అవేమీ పాటించడం లేదు. ఇక పాఠశాలల్లో ఉండాల్సిన కనీస సౌకర్యాలు లేవు. వీటిని తల్లిదండ్రులు, జర్నలిస్టులు ఎన్నో సార్లు ప్రశ్నించారు. కానీ సమాధానం లేదు. ఇక చివరికి హయత్ నగర్ ఎంఈఓ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేసారు. ఆయన స్పందించలేదు. ఎన్ని సార్లు కలవాలని ప్రయత్నించినా, ఫోన్ చేసిన స్పందన లేదు. దీంతో జిల్లా విద్యాధికారి డిఇఓ సూసింద్ర రావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కూడా చర్యలు తీసుకోలేక పోయారు. అధికారులే ఇలా వ్యవహరిస్తే ఇక ప్రజల పరిస్థితి



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం
TELANGANA B.C. SANKSHEMA SANGAM
Regd. No. 108/10
B.C. Bhavan, H.No. 3-6-427/1, 2nd Floor, Street No. 4 & 5, Beside Taruni Jewellers, Himayat Nagar, Hyderabad - 500029

Date : 16th June 2025

To
The district Collector Ranga Reddy & DEO Rangareddy

Sub : Please dismiss Hayath Nagar Mandal MEO.

1) Out of 160 schools in Hayatnagar mandal, more than 100 schools are being run illegally and without following any government rules and regulations, illegally and unjustly oppressing the poor people and earning crores of rupees.

2) Even though they are earning so much illegally, at least not a single school is providing " Free Education to the poor people through RTE 2009 ", at least not one single one, at least not one single one, they are not giving free education to the children of " Poor journalists".

3) In the name of play school, about 20 schools are being run without any permission from the education department.

4) No matter how many complaints are given to Hayat nagar MEO Srinivas garu, they are avoiding action by mentioning the name of DEO Sushinder Rao garu. The DEO is talking in reverse, saying, "I have nothing to do with it. Why is the MEO there, what is he doing, and is he avoiding me by mentioning my name?"

5) Therefore, please immediately conduct a full investigation into all the schools in that mandal, whether they are running according to the rules and regulations.

6) and we demand that the said MEO Srinivas, who has neglected his responsibilities, be dismissed, and we demand that action be taken against the other responsible persons within 15 days.

PRAJAVANI SECTION
RANGA REDDY DISTRICT
DATE.

Arra sreehary gowd
State vice President
+919949956255

ఏంటని ప్రశ్నిస్తున్నారు. దీంతో జిల్లా కలెక్టర్ కు ఈ అంశం పై సోమవారం ప్రజావాణిలోతెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఫిర్యాదు చేసింది. ఎంఈఓ శ్రీనివాస్ ను వెంటనే తొలగించమని కోరింది. సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని.. చర్యలు తీసుకోవాలని విన్నవించింది. అలాగే హయత్ నగర్ పరిధిలో ఉన్న స్కూళ్ల పై తనిఖీలు చేయాలని, విచారణ చేపట్టాలని డిమాండ్ చేసింది.

## కేశంపేట మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 16) : కేశంపేట్ మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠపనకు భూమి పూజ నిర్వహించిన కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి కార్యక్రమంలో కేశంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు గూడ వీరేశం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్,వ్యవసాయ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్,యెల్గమోని గిరి యాదవ్,సురేష్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,రూప్ల నాయక్,కరుణాకర్ రెడ్డి,శ్రీధర్,నరసింహ,శ్రీను,మరియు మండల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలి

బిజెపి ఆధ్వర్యంలో విద్యుత్ ఏఈ. కి వినతి.



చింతపల్లి, ప్రభత సూర్య జూన్ 16 చింతపల్లి మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చింతపల్లి మండలం బిజెపి శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఏఈ కి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు సముద్రాల నగేష్ మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రం వ్యాపార కేంద్రంగా ఉన్నప్పటికీ గ్రామంలో విద్యుత్ సమస్యలు నెలకొంటున్నాయని, అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో లో వోల్టేజ్ సమస్యతో విద్యుత్ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీంతో రైతులు తమ వ్యవసాయ బావల కింద బోర్ల కింద పంటలు వేసుకోలేకపోతున్నారని వాపోయారు .వెంటనే రైతుల సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, నాయకులు జిల్లా కార్యదర్శిచెనమోనిరాములు, కుకడపు రామకృష్ణ, నల్గొండ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కుంభం శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్,బొడ్డు మహేష్, కే శ్రీను, ఎన్ శివకుమార్, మామిడి పరమేష్, కిరణ్, జి. అభినవ్ కే. శ్రీశైలం, పి రాజు, బి.బిక్షం,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జగదంబ మే రామ మాత నూతన దేవాలయ నిర్మాణానికి 1,01025,రూపాయలు భారీ విరాళం

### సీనియర్ నాయకులు సక్రు నాయక్ ఆధ్వర్యంలో విరాళం

షాద్ నగర్ సూర్య ప్రతినిధి (జూన్ 16):
షాదనగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం పరిధిలోని వెంకన్నగూడ తాండ వాసులు పాత్లావత్ రామ్ చందర్ నాయక్ మనుమండ్లు పి. దేవులా నాయక్ పి. సక్రు నాయక్ కుమారులు పి.రమేష్ నాయక్ పి. అమర్ సింగ్ నాయక్ అమెరికాలో పై చదువులు చదువుతు గుడి నిర్మాణానికి దేవాలయ కమిటీ చైర్మన్ పి. టోపియా లక్ష్మణ్ నాయక్ వైస్ చైర్మన్ పి. రాములు కిష్టా నాయక్ మరియు కమిటీ సభ్యులు సమక్షంలో గుడి నిర్మాణమునకు విరాళంగా ఒక లక్ష ఒక వెయ్యి ఇరువై ఐదు రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బావోజి మాన్యా నాయక్ బాబూజీ సక్రు నాయక్ పి. రాములు లచ్చునాయక్ బి. రాములు పి. బద్రు పి. వాల్యి పీ. ఇక్క పి. దేశ్యా ఎం.వాస్యా పి.రాగ్యి ఎస్. నర్సియ్య, పి కిషన్ పీ. లింగ్యి అర్జున్ కే. మేఘనాథ్ ఎస్. సంతోష్ పి. కిషన్ పి. తుల్చయ పి. రవి పి. రెడ్యి సేవ్య పి. బాబు నాయక్ పాల్గొన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ ఓ ప్రకటనలో తెలిపారు

## సాయి కృష్ణ గోకులం గోశాల గోవులకు టీకాలు....

చింతపల్లి, ప్రభాత సూర్య జూన్. 16
చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక సాయి మందిరంలో సాయి కృష్ణ గోకులం లోని గోశాలలోని పశువులకు సోమవారం వెటర్నరీ వైద్య బృందం ఆధ్వర్యంలో ఎల్ ఎస్ డి బుద్ధ చర్మ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భాను కిరణ్ నాయక్ మాట్లాడుతూ వర్షాకాల సీజన్ ప్రారంభం కావడంతో జంతువులకు చర్మ వ్యాధులు సోకుతాయని వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని రైతులు తమ పశువులకు పాడి గేదెలకు, మేకలకు, గొర్రెలకు, ఏమైనా గాలి కుంట వ్యాధులు సోకినట్లయితే మండల కేంద్రంలోని ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రిలో ప్రతి ఒక్క రైతులకు అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాశువైద్యశాల సిబ్బంది, గోశాల కమిటీ నిర్వాహకులు కుంభం పుల్లారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# రైతుల భవిష్యత్తు దిశగా రైతునేస్తం

### -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి... ఎమ్మెల్యే బాలు నాయక్.






చింతపల్లి, ప్రభాత సూర్య జూన్ 16
దేశానికి అన్నం పెట్టే రైతు కు అండదండగా ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయకులు అన్నారు . ప్రభుత్వం రైతుల కోసం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో చేపడుతున్న "రైతునేస్తం %-% రైతులతో ముఖాముఖి" టెలి కాన్ఫరెన్స్ కార్యక్రమం సోమవారం చింతపల్లి మండల పరిధిలోని నెల్వలపల్లి గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొని రైతులతో నేరుగా సంభాషించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించారు. ముఖ్యంగా సాగునీటి వనరుల అభివృద్ధి, ఎరువుల, విత్తనాల సరఫరా, మార్కెట్ సదుపాయాలు, రుణ మాఫీపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం రైతుల నుంచి ప్రత్యక్షంగా సమస్యలను విని, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బాలు నాయక్ రైతులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పంతో రాష్ట్రంలో వ్యవసాయం లాభసాటిగా మారేందుకు చేపడుతున్న చర్యలను రైతులు ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం, రైతుల మధ్య నేరుగా సమీక్షా వేదిక ఏర్పడడం పట్ల స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారులు, ఏ డి శ్రీలక్ష్మి ఆర్డీఓ రమణారెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి ఏఓ శ్రవణ్ కుమారి , పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య , స్థానికమాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,రైతులు,గ్రామ ప్రజలు పలు గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపిటిసిలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యాధికారులు

# చిక్కరు దొరకరు

- అధికారులు కూడా ఫేక్ స్కూళ్లతో కుమ్మక్కు అయ్యారా?
- సీబీఎస్ఈ కరికులం పేరుతో సెంట్ జోసెఫ్ స్కూల్ మోసాలు...
- సెంట్ జోసెఫ్ స్కూల్ పై చర్యలు ఏవి.
- హయత్ నగర్‌లో ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యం
- విద్యార్థిసంఘాలుప్రశ్నిస్తున్నా...పట్టించుకోకపోవడానికి కారణాలేంటి?
- హయత్ నగర్‌లో ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యం
- విద్యాశాఖ అధికారుల వ్యవహారంపై అనుమానాలు
- అనుమతులు లేని పాఠశాలల నుంచి మామూళ్లకు మరిగిన అధికారులు
- సెంట్ జోసెఫ్ స్కూల్ విషయంలో ఫిర్యాదు చేసినా చర్యలు లేవు



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం
Regd. No. 108/10
TELANGANA B.C. SANKSHEMA SANGAM
B.C. Bhavan, H.No. 3-6-427/1, 2nd Floor, Street No. 4 & 5, Beside Taruni Jwellers, Himayat Nagar, Hyderabad - 500029



date: 09/06/2025

To
The Collector/district educational officer Rangareddy
subject: please take action immediately

In Hayathnagar village of Hayathnagar Mandal, St. Joseph High School ( EkaShila group of schools ) doesn't have any CBSE recognition, but they are taking admissions under the name of CBSE curriculum, and also in the name of CBSE curriculum they are collecting more and more fees'es minimum 70.000 from parents.and openly they are publicityzing CBSE curriculum in name plates and name boards and pomplets and all publicity , so they are brutally cheating simultaneously parents, students and education department also. so please file a cheating case and take immediate action against that school management

DEO
Take n/a

V. Shiva kumar
State Spokes Person
+919394736326

> వేసవి సెలవులు ముగిసి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైంది. స్కూళ్లు తెరుచుకోవడంతో హైదారబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అడ్మిషన్ల కోసం రష్ కొనసాగుతోంది. ఇదే అదనుగా కొన్ని స్కూళ్లు మోసాలకు తెరలేపాయి. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభాత సూర్య కథనాలు ప్రచురించింది. కానీ విద్యాశాఖ అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. తల్లిదండ్రుల నుంచి లక్షల్లో ఫీజులు స్కూళ్లు గుంజుతున్నా...అధికారులు కిమ్మనడం లేదు. చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారు.? అధికారులు కూడా ఫేక్ స్కూళ్లతో కుమ్మక్కు అయ్యారా? ప్రశ్నిస్తున్నా...పట్టించుకోకపోవడానికి కారణాలేంటి?

**హయత్ నగర్-ప్రభాత సూర్య:**
రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ పరిధిలో లెక్కలేనన్ని ప్రైవేట్ స్కూళ్లు ఉన్నాయి. అన్నీ పాఠశాలలు అత్యుత్తమ బోధన అంటూ ఊదరగొడుతున్నాయి. విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు అనేక రకాలుగా లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయి. కానీ సరైన అనుమతులు మాత్రం ప్రైవేట్ పాఠశాలలు తీసుకోవడం లేదు. ఇష్టానుసారం వ్యవహరించడం, అనుమతులు లేకపోవడం, ఫీజులం వంటి వ్యవహారాలు కొనసాగుతున్నాయి. ఆయా పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఒక్కరికి కూడా ఉచిత విద్యా బోధన లేదు. లక్షల్లో ఫీజులు తీసుకున్నా...సరైన వసతులు కల్పించలేని స్కూళ్లు ఎన్నో ఉన్నాయి. ఐతే వీటిపై తల్లిదండ్రులు ప్రశ్నిస్తే...దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ బెదిరింపులకు దిగుతున్నాయి. ఈ క్రమంలో పలువురు జర్నలిస్టులు, బీసీ సంక్షేమ సంఘం సభ్యులు ఆయా స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కోరారు. సమస్యలను, ప్రైవేట్ స్కూళ్ల వ్యవహారాన్ని ఆయా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సెంట్ జోసెఫ్ స్కూల్ వ్యవహారంలోనూ అధికారులు పట్టిపట్టనట్టు వ్యవహరిస్తున్నారు.
సెంట్ జోసెఫ్ స్కూల్ లో సీబీఎస్ఈ కరికులం పేరుతో అడ్మిషన్లు తీసుకుంటున్నారు. కానీ ఆ పాఠశాలకు సీబీఎస్ఈ కరికులం అనుమతులు లేవు. ఇది గ్రహించని తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్చించి నష్టపోతున్నారు. అంతేకాదు లక్షల్లో ఫీజులు కట్టి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాలపై మాట్లాడేందుకు స్థానిక విద్యాశాఖ అధికారులు, ఎంఈవోతో ప్రయత్నించినప్పటికీ స్పందన లేదు. ఎన్ని సార్లు జర్నలిస్టులు, బీసీ సంక్షేమ సంఘం సభ్యులు ఫోన్ కాల్ చేసినా ఎత్తడం లేదు. ఆఫీసుకు వెళితే చిక్కడు దొరకడు అన్నట్టు వ్యవహరిస్తున్నారు. అధికారుల తీరుపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేని, నిబంధనలు పాటించని స్కూళ్లపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి అధికారులకు మాముళ్లు అందుతున్నాయా? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.